## ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులే..

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 4: ''తరగతి గదిలోని విద్యార్థులు పూర్తి స్థాయిలో విజయం సాధించాలంటే.. వారికి బోధిస్తున్న ఉపాధ్యాయులంతా ముందు నిరంతర విద్యార్థులుగా ఉండాల్సిందే'' అని డీఈవో డి.వెంకటేశ్వ రచారి అన్నారు. మండలంలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలను ఆయన సోమవారం పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఉపా ధ్యాయులతో మాట్లాడుతూ.. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతానికి ఉపా ధ్యాయుల నిరంతర కృషి అవసరమన్నారు. బోధనలో మెళకువలను అలవ ర్చుకునేలా, మరింత మెరుగుపరుచుకునేలా కాంప్లెక్స్ సమావేశాల్లో చర్చిం చాలన్నారు. జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి అమృతలూరి నాగరాజ శేఖర్, కాంప్లెక్స్ హెచ్ఎం పి.హరిత, మండల నోడల్ అధికారి ఎంఎ.ప్రసాద రావు, తొలిమెట్టు ఆర్పీ కట్టా మధు, సీఆర్పీలు ప్రభాకరాచార్యులు, నాగేశ్వ రరావు, రామారావు, ఐఈఆర్పీలు రామారావు, మల్లేష్, మహబూబ్, రమేష్ పాల్గొన్నారు.

ములకలపల్లి, డిసెంబర్ 4: మండలంలోని జగన్నాథపురం కాంప్లెక్స్ పాఠ శాలను డీఈవో ఎం.వెంకటేశ్వరాచారి సోమవారం సందర్శించారు. విఏ ఎంవో నాగరాజశేఖర్, ములకలపల్లి నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటనరసమ్మ పాల్గొన్నారు.

## గ్రహణమొర్రి బాధితులను గుర్తించండి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

అశ్వారావుపేట, డిసెంబర్ 4: మండలంలో ఆరు 6 నెలల నుంచి 50 ఏళ్ల లోపు వయసున్న గ్రహణమొర్రి బాధితులను గుర్తించి నివేదిక ఇవ్వాలని సీఆ ర్పీలను ఎంఈవో పి.కృష్ణయ్య ఆదేశించారు. ఆయన సోమవారం సీఆర్పీ లతో సమావేశమయ్యారు. బాధితులకు హైదరాబాద్‌లోని బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్, ఇండోఅమెరికన్, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఉచిత శిబిరం నిర్వ హించనున్నట్లు చెప్పారు. గ్రహణమొర్రి బాధితులు కూడా తమకు సమీపం లోని భవిత కార్యాలయంలో సంప్రదించవచ్చన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. పూర్తి వివరాలకు 9603208851, 7815805935, 8247006269 నంబర్లలో సంప్రదించవచ్చన్న విష యాన్ని తెలపాలని కోరారు.

## బాధ్యతగా పనిచేస్తాం: సీపీఐ

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 4: ప్రజా, కార్మిక, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా, బాధ్యతగా పనిచేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. స్థానిక శేషగిరిభవన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిత్రపక్షాల సమిష్టి కృషితో కొత్తగూడెం స్థానంలో తమ పార్టీ అభ్యర్థి, మిగతా మూడు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందినట్లు చెప్పారు. తమ గెలుపునకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుం టున్నామని అన్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, ఇతర మ్యానిఫెస్టో హామీలు అర్హులకు అందేలా చొరవ తీసుకుంటామని అన్నారు.

## వైద్య శాస్త్రానికి ఆయుర్వేదమే మూలం



మాట్లాడుతున్న పోలారపు పద్మ

ఇల్లెందు రూరల్,డిసెంబర్ 4: వైద్య శాస్త్రానికి ఆయుర్వేదమే మూలమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ అన్నారు. ఎన్ఎస్ఎస్, భాగ్య హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం కళాశాలలో వైద్య శిబిరాన్ని ఆయుష్ విభాగం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఆయు ర్వేదం అతి ప్రాచీనమైనదని, సకల వైద్య విధానాలకు ఇదే మూలమని అన్నారు. సంప్రదాయ వైద్య విధానాల సమాహారాన్నే 'ఆయుష్'గా పిలుస్తు న్నట్లు చెప్పారు. యోగా, ప్రకృతి చికిత్స, యునాని, హోమియోపతి తదితర వైద్య విధానాలను వివరించారు. డాక్టర్ విజయశ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీ సర్ టి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ధన్యవాదాలు

టేకులపల్లి, డిసెంబర్ 4: ఇల్లెందు ఎమ్మెల్యేగా కోరం కనకయ్యను గెలిపిం చిన ఓటర్లకు, శ్రమించిన కాంగ్రెస్ శ్రేణులకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా దేవానాయక్ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ స్థానిక కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్ బోడ సరిత, నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



అన్నపురెడ్డిపల్లి: ధాన్యం రాశులపై పరదాలు



చండ్రుగొండ: కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలం

# చిరు జల్లు.. గుండె ఝల్లు

అశ్వారావుపేట, డిసెంబర్ 4: మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో వాతావరణం పూర్తిగా చల్లబడింది. ఉదయం నుంచి రాత్రి వరకు చిరు జల్లులు పడ్డాయి. పంట దెబ్బతింటుందేమోనని వరి, పత్తి, మిర్చి, పుగాకు రైతుల గుండె ఝల్లుమంది.

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 4: తుఫాన్ నేపథ్యంలో కోత దశలో ఉన్న వరి, పత్తి, మిర్చి పంటలు వర్షానికి దెబ్బతింటాయేమనని రైతులు ఆందోళనతో ఉన్నారు. వరి ధాన్యం కుప్పలపై పరదాలు కప్పారు.

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 4: మండలంలో సోమవారం చిరు జల్లులు పడ్డాయి. కోతకొచ్చిన వరి దెబ్బతింటుందేమోనని, ఆరబోసిన వరి ధాన్యం తడు స్తుందేమోనని రైతులు ఇప్పటికే భయాందోళనతో ఉన్నారు. పత్తి, వేరుశనగ, పొగాకు, కూరగాయల సాగు నష్టపోతుందేమోనని ఆ రైతులు కూడా ఆందోళనతో ఉన్నారు.

చండ్రుగొండ, డిసెంబర్ 4: మండలంలో సోమ వారం ఉదయం నుంచే చల్లటి గాలులు వీస్తుండడంతో వర్షం కురుస్తుందేమోనని రైతుల్లో ఆందోళన మొద లైంది. తుఫాన్ ప్రభావం మరో మూడు రోజులపాటు ఉంటుందన్న వార్తలతో రైతులు భయపడుతున్నారు.

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4: మండలం లోని ఉ ట్లపల్లి గ్రామ సమీపంలోని అంకమ్మ చెరువు వద్ద ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మంగళ వారం జరగాల్సిన వన సమారాధనను తుఫాన్ కార ణంగా వాయిదా వేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దీనిని భక్తులంతా గమనించాలని కోరారు.

టేకులపల్లి, డిసెంబర్ 4: తుఫాన్ కారణంగా మూడు రోజులపాటు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడవచ్చని, గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు ఉంటాయని మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. వీలైనంత వరకు వరి కోతను వాయిదా వే యడం మంచిదని పేర్కొన్నారు. వరి ధాన్యపు రాశులపై టార్పాలిన్లుగానీ, యూరియా బస్తాల పట్టాలనుగానీ కప్పాలని సూచించారు. ఆరుతడి పంటలకు నీటి తడు లను తాత్కాలికంగా ఆపాలని, పురుగు మందుల పిచి కారీని వాయిదా వేసుకోవాలని సూచించారు.

# కార్తీక పూజలు



అన్నపురెడ్డిపల్లి: జ్యోతులను వెలిగిస్తున్న భక్తులు



అశ్వారావుపేట టౌన్: అభిషేకాలు, పూజలు చేస్తున్న భక్తులు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 4: శివాలయాల్లో భక్తులు సోమ వారం కార్తీక మా స పూజలు చేశారు. స్థానిక భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, అర్చనలు, ధూప దీప నైవేద్యాలు, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించా రు. జ్యోతులను వెలి గించారు. ఆలయ ప్రాంగణంలో పుట్టలో పాలు పోసి, నైవే ద్యాలు సమర్పించారు. చిన్నారులకు చెవి పోగులు కుట్టించారు.

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 4: ప ట్టణంలోని శివాల యాల్లో భక్తులు ప్ర త్యే క పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కోనేరు శివాలయంలో శివలింగాభిషేకాలు అర్ధరాత్రి ప్రారంభ మయ్యా యి.

దమ్మపేట, డిసెంబర్ 4: స్థానిక హరహర క్షేత్రం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అయ్యప్ప దీక్షాధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో అయ్యప్ప తదితర ఆలయాల్లో పూజలు చేశారు.



దమ్మపేట: కార్తీక దీపాలను వెలిగించిన సాములు



అన్నపురెడ్డిపల్లి: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

## ఘంటసాలకు స్వర నీరాజనం

భద్రాచలం, డిసెంబర్ 4: స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 101వ జయంతిని పురస్కరించుకొని భద్రాద్రి స్వర సంగమం ఆధ్వ ర్యంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్రాంత ప్రిన్సిపాల్, 1969 ఉద్యమ నాయకుడు తిప్పన సిద్దులు ఘంటసాలకు స్వర నీరాజనం సమర్పించారు. తొలుత ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిని వెలిగించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. పలువురు వక్తలు మాట్లా డుతూ ఘంటసాల గానం చేసిన పాటలు, ఆయన గొప్ప తనాన్ని కొనియాడారు. ఘంటసాల పాడిన పాటలను గాయనీ, గాయకులు ఆలపించారు. గోళ్ల భూపతిరావు, డాక్టర్ విజయారావు, మాల్యశ్రీ, దుర్గాచారి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భూషణరావు, రఫీ, వాణి, విజయలక్ష్మి, పూసం రవికుమారి, రామరాజు, రమేశ్, అశోక్, రామచంద్రరావు, శేఖర్, స్వర సంగమం అధ్యక్షుడు వెంకటాచలం పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు

దుమ్ముగూడెం, డిసెంబర్ 4: మండలంలోని ములకపాడులో పంచాయతీ సిబ్బంది సోమ వారం పారిశుధ్య పనులను ముమ్మరంగా చేప ట్టారు. ముక్కోటి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన రహదారుల వెంట చెత్తాచె దారం తొలగించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, డిసెంబర్ 4: తుఫాన్ దృష్ట్యా వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించినందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా అధికారులతో సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలపై సీపీ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి సమీక్షిస్తున్నట్లు చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షపాత సూచన ఉందన్నారు. అందుకని అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఏదైనా అత్యవసరమైతే జిల్లా కేంద్రంలోని ప్రత్యేక కంట్రోల్ రూములో ఉన్న 9063211298, 1077 నెంబర్లకు ఏ సమయంలోనైనా కాల్‌గానీ, వాట్సప్‌గానీ చేయొచ్చునని అన్నారు. జిల్లాలోని చెరువులు, నీటి వనరులు నిండి ఉన్నందున వాటివైపు ప్రజలు వెళ్ల కుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండలాల అధికారులు వారి కార్యస్థానాల్లోనే ఉంటూ సమన్వయంతో పనులు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను అందుబాటులో ఉంచుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. దామిని యాప్ గురించి అవగాహన కల్పించి పిడుగుల నుంచి రక్షణ పొందేలా చైతన్యం తేవాలన్నారు. సీపీ విష్ణు మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు డ్రాగన్ 2 లైట్స్, ట్రీ కట్టర్ 6, రోప్స్, జాకెట్స్, పీఏ సిస్టమ్‌లతో అప్రమత్తంగా ఉండా లని సూచించారు. ఇతర అధికారులు సత్యప్రసాద్, మయాంక్ సింగ్, విద్యాసాగర్, అప్పారావు, విజయని ర్మల, చంద్రమౌళి, హరికిషన్, సోమశేఖరశర్మ, ఆంజ నేయస్వామి తదితరులు పాల్గొన్నారు.